
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
ఆదివారం, ఫిబ్రవరి 1, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇరాన్ బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు



ఇరాన్ నగరం బందర్ అబ్బాస్‌లోని ఒక భవనంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. నగరంలోని మోలెం బౌలేవార్డ్ ప్రాంతంలోని ఎనిమిది అంతస్తుల భవనంలో పేలుడు సంభవించినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఈ పేలుడుకు భవనంతో పాటు పలు వాహనాలు, దుకాణాలు ధ్వంసమయ్యాయి. ఈ పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ నేవీ కమాండర్ లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం సాగుతోంది. స్థానిక మీడియా మాత్రం వాటిని ఖండించింది. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో ఈ పేలుడు కలకలం రేపింది. బందర్ అబ్బాస్ నౌకాశ్రయం హర్ముజ్ జలసంధిలో ఉంది. ఇరాన్, ఒమన్‌ల మధ్య ఇది కీలక జలమార్గం. ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు ఈ మార్గం ద్వారానే సరఫరా అవుతుంది.



## నిమ్స్‌లో చికిత్స పొందుతూ సౌమ్య తుదిశ్వాస

**వాహన తనిఖీల్లో కారుతో ఢీకొట్టిన స్మగ్లర్లు**

**కాలేయం దెబ్బతిని, మెదడులో వాపు**

**ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల పరామర్శ**

**ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల వైద్య సహాయం**

**ఉద్యోగంలోకి అడుగుపెట్టి ఏడాది కూడా కాకముందే విషాదం**

హైదరాబాద్: నిజామాబాద్‌లో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందారు. ఎనిమిది రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె చివరకు ప్రాణాలు విడిచారు. శనివారం రాత్రి 9.41 గంటలకు సౌమ్య తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ప్రకటించారు. జనవరి 23న గంజాయి సరఫరా జరుగుతోందన్న సమాచారం మేరకు నిజామాబాద్ శివారులోని మాధవనగర్ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో

(మిగతా 2వ పేజీలో)

# మున్సిపల్ పోరులో ఐక్యతే కీలకం

**రెబెల్స్‌కు చోటు ఉండొద్దని స్పష్టం చేసిన సీఎం**



**పంచాయతీ ఎన్నికల్లో జరిగిన నష్టానికి పాఠాలు**

**ఈసారి 90 శాతం స్థానాల్లో గెలుపే లక్ష్యం**

**గెలిచే అవకాశాలున్నవారికే బీ ఫారాలు**

**మంత్రులకు పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యతలు**

**వార్‌రూంతో ఎప్పటికప్పుడు సమన్వయం**

**ఎన్నికల తర్వాతే మేయర్లు, చైర్మన్ల ఎంపిక**

హైదరాబాద్: రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంత్రుల నుంచి బూత్‌స్థాయి కార్యకర్తల వరకూ అందరూ కలిసికట్టుగా పనిచేస్తే భారీ విజయం సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం 90 శాతం స్థానాల్లో గెలుపొందేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మున్సిపల్ ఎన్నికలపై రాష్ట్ర పార్టీ నాయకత్వంతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పాల్గొన్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలు, సమన్వయ చర్యలపై సీఎం దిశానిర్దేశం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులను ఇన్‌చార్జులుగా నియమించిన నేపథ్యంలో వారికి కేటాయించిన ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణ బాధ్యత పూర్తిగా వారిదేనని సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం. మున్సిపాలిటీల వారీగా ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ఎక్కడా సమాచార లోపం లేదా అనైక్యత తలెత్తకుండా చూడాలని, సమన్వయం లోపించకూడదని ఆయన స్పష్టంగా చెప్పారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సమన్వయ లోపం కారణంగా కాంగ్రెస్ పార్టీ నుంచే ఒకే గ్రామంలో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయని, దీని వల్ల పార్టీకి కొంత నష్టం వాటిల్లిందని సీఎం గుర్తు చేశారు. ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ ఎన్నికల్లో రెబెల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని సూచించారు. పార్టీ అధికారికంగా మద్దతిచ్చిన అభ్యర్థులకే అందరూ

(మిగతా 2వ పేజీలో)



# వనంలోకి జన దేవతలు

**అడవిలోకి తరలిన సమ్మక్క, సారలమ్మ**

**ఉద్విగ్నంగా సాగిన ఘట్టం**

**ఆఖరి రోజు కూడా తరలివచ్చిన భక్తులు**

**ముగిసిన మేడారం మహాజాతర**

**1.50 కోట్ల మంది దర్శించుకున్నట్లు ప్రకటన**

వరంగల్: వెదురు కర్రలే దైవాలుగా.. గద్దెలే గర్భగుడులుగా.. లక్షలాది మంది భక్తుల పూజలందుకున్న వనదేవతల వనప్రవేశం శనివారం ఆదివాసీ గిరిజన సంప్రదాయాల మధ్యన జరిగింది. వనదేవత.. మన దేవత.. జనదేవత అంటూ అపారవిశ్వాసంతో భక్తుల హృదయాలను ఏకం చేసిన సమ్మక్కసారలమ్మ మళ్లీ వస్తా మంటూ వనానికేగారు. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తజనం నుంచి మొక్కులు స్వీకరించిన తల్లులు వారిని మెచ్చి

(మిగతా 2వ పేజీలో)

## ఇంటర్ చదివే ఇద్దరు పిల్లలతో సహా ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

**చర్లపల్లిఘట్‌కేసర్ స్టేషన్ల మధ్య ఘటన.. రైల్వే ట్రాక్‌పై మృతదేహాలు**

**ఆత్మహత్యకు తెలియరాని కారణాలు .. బతకడానికి ప్రయత్నించా... సాధ్యం కావడంలేదు**

**పార్క్ చేసిన కారులో ఓ సూసైడ్ నోటు గుర్తించిన రైల్వే పోలీసులు**



## బాధ్యత కలిగిన వ్యక్తిగా దర్యాప్తునకు సహకరిస్తా..

**మధ్యాహ్నం 3 గంటలకు సిట్ విచారణకు అందుబాటులో ఉంటా..**

**జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ సుదీర్ఘ లేఖ**

**నేడు ఎర్రవల్లి నుంచి నందినగర్‌కు కేసీఆర్ రాక**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ సిట్ జారీ చేసిన నోటీసుల తీరుపై బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నందినగర్‌లోని ఇంటి గోడపై అంటించిన నోటీసు చట్టబద్ధంగా లేదన్నారు. తనకు నోటీసు జారీ చేసే అధికారం సిట్‌కు లేదన్నారు. తన వాంగ్మూలాన్ని ఎర్రవల్లి నివాసంలోనే నమోదు చేయాల్సిన చట్టపరమైన బాధ్యత సిట్‌పై ఉందన్నారు. అయినా మాజీ ముఖ్యమంత్రిగా, శాసనసభలో ప్రతిపక్ష నేతగా, బాధ్యతాయుత పౌరుడిగా దర్యాప్తునకు సహకరిస్తానని ప్రకటించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్ నివాసంలో వాంగ్మూలం ఇచ్చేందుకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ విచారణ అధికారిగా ఉన్న జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరికి శనివారం కేసీఆర్ సుదీర్ఘ లేఖ రాశారు.

**సుప్రీం తీర్పుల ఉల్లంఘన కిందకే..**

'సీఆర్‌పీసీ సెక్షన్ 160 ప్రకారం 65 ఏళ్ల వయసు దాటిన నా వాంగ్మూలాన్ని నేను నివసిస్తున్న చోటే నమోదు చేయాలి. నేను కొన్నేళ్లుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోనే నివసిస్తున్నా. భవిష్యత్తులో నాకు పంపే నోటీసులు ఎర్రవల్లి చిరునామాకే పంపాలని జనవరి 29న మీకు లేఖ రాశాను. నా లేఖకు ప్రతిస్పందనగా గుర్తు తెలియని కొందరు వ్యక్తులు మీ సంతకంతో ఉన్నట్లుగా పేర్కొంటున్న లేఖను జనవరి 30న హైదరాబాద్ నందినగర్‌లోని ఇంటి గోడకు అంటించారు. మీ ఆదేశాల మేరకు ఈ లేఖ పంపితే దానిపై నేను తీవ్ర అభ్యంతరం తెలుపుతున్నాను. ఈ విధమైన చర్యలు రాజ్యాంగం, చట్టం పట్ల మీకు గౌరవం లేదనే భావనను కలిగిస్తున్నాయి. వాట్సాప్ లేదా గోడపై నోటీసులు అంటించడం వంటి పద్ధతులు చెల్లవని సుప్రీంకోర్టు అనేక తీర్పులు ఇచ్చింది'అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

**నోటీసు జారీ చేసే అధికారం మీకు లేదు**

'చట్టవిరుద్ధంగా ఇచ్చిన నోటీసును నేను పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం నేను మీ పోలీస్ స్టేషన్ లేదా అనుబంధ స్టేషన్ల పరిధిలో నివసించడం లేదు. కాబట్టి నాకు నోటీసు జారీ చేసే మీకు అధికారం లేదు. నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలనే సుప్రీంకోర్టు మార్గదర్శకాలను విస్మరించడం కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. ఎన్నికల అఫిడవిట్‌లో ఉన్న చిరునామా ఆధారంగా ఎర్రవల్లి నివాసంలో విచారణకు అంగీకరించడం లేదని జనవరి 30న

(మిగతా 2వ పేజీలో)



# ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం


**అందరి విధానం కావాలి: భారత్**

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం సార్వజనీన విధానంగా మారాలని భారత్ పేర్కొంది. భారత్‌అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం శనివారం ఢిల్లీలో జరిగింది. ఇందులో అరబ్ లీగ్‌కు చెందిన 19 సభ్యదేశాల నుంచి మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రారంభ ప్రసంగం చేశారు. గాజా సంక్షోభానికి ముగింపు పలికే సమగ్ర శాంతి పథకం భద్రతా మండలి తీర్మానం 2803కు అనుగుణంగా ఉండటం మేలన్నారు. కొన్నేళ్లుగా పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న కొన్ని పరిణామాలు ప్రపంచదేశాలపై తీవ్ర ప్రభావం

(మిగతా 2వ పేజీలో)

## బడ్జెట్ క్వీన్ సీతారామన్

**దేశ చరిత్రలో వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రిగా రికార్డు**



న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో బడ్జెట్‌ను 202627 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. తద్వారా చరిత్ర సృష్టించనున్నారు. ఎందుకంటే ఇప్పటివరకు స్వతంత్ర భారత చరిత్రలో ఎవరూ వరుసగా తొమ్మిది బడ్జెట్‌లను సమర్పించలేదు. మొరార్జీ దేశాయ్ మొత్తంగా 10 బడ్జెట్‌లను ప్రవేశపెట్టినప్పటికీ అవి వివిధ కాలాల్లో చోటుచేసుకున్నవే. ఆయన 1959 నుంచి 1964 వరకు ఆర్థిక మంత్రిగా వరుసగా ఆరు బడ్జెట్‌లు సమర్పించారు. తిరిగి 19671969 మధ్య నాలుగు బడ్జెట్‌లను

(మిగతా 2వ పేజీలో)

# వనంలోకి జన దేవతలు

దీవెనలిచ్చి అశేష జనం వీడ్కోలుతో వనప్రవేశం చేశారు. దీంతో పసుపుకుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్కలైక బట్టలే సారెలు గా తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం ముగిసింది. ఫిబ్రవరి 4న బుధవారం తిరుగువారం పండుగతో రెండేళ్లకోసారి జరిగే మహాజాతర ప్రక్రియ పరిసమాప్తం అవుతుంది.

**ఆదివాసీ సంప్రదాయలతో...**

పూజారులు ఆదివాసీ సంప్రదాయలతో వన దేవతలను శనివారం సాయంత్రం వనంలోకి తీసుకెళ్లారు. మేడారం గద్దెలపై కొలువుదీరిన సమ్మక్కసారలమ్మ వన ప్రవేశం కార్యక్రమం అద్భుతంగా ఉద్వేగంగా సాగింది. ఆ దృశ్యం చూసేందుకు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దేవతల వనప్రవేశం కార్యక్రమం శనివారం సాయంత్రం పూజలతో మొదలైంది. ఆదివాసీ పూజారులు డోలు వాయిద్యాలతో గద్దెపైకి చేరుకుని పూజలు చేశారు. సమ్మక్క గద్దెపై భక్తులు సమర్పించిన చీరసారె, బంగారం, పసుపు కుంకుమను మేడారం ఆదివాసీలు, పూజారుల కుటుంబీకులు, గిరిజనేతర భక్తులు తీసుకున్నారు. ప్రసాదాన్ని (బెల్లం) తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. ఒక్కసారిగా గద్దెల ప్రాంగణం అంతా భక్తుల కోలాహలంతో నిండిపోయింది. దర్శనాల ప్రక్రియను పూర్తిగా నిలిపివేసిన తర్వాత దేవతల వనప్రవేశ ఘట్టం మొదలైంది.

**దేవతల వనప్రవేశం ఇలా..**

శనివారం సాయంత్రం 5 గంటలకు దేవతల వనప్రవేశం ప్రక్రియ మొదలైంది. మొదట గోవిందరాజులును దబ్బగట్ల గోవర్దన్, పెనక వెంకటేశ్వర్లు నేతృత్వంలోని పూజారుల బృందం గద్దెల నుంచి సరిగ్గా రాత్రి 7.35 గంటలకు తరలించింది. ఏటూరునాగారం మండలం కొండాయికి అర్ధరాత్రి చేరుకున్నారు. సమ్మక్క భర్త పగిడిద్దరాజును 7.37 గంటలకు పెనక బుచ్చిరాములు నేతృత్వంలో పూజారుల బృందం మేడారం నుంచి మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల వైపు తీసుకెళ్లింది. మధ్యలో నిద్రచేసే ఆదివారం సాయంత్రం వీరు గమ్యాన్ని చేరుకోనున్నారు. మేడారం గద్దెపై ఉన్న సారలమ్మను కాక సారయ్య, కాక కిరణ్, కాక వెంకటేశ్వర్లు, పూజారుల బృందం కన్నెపల్లికి తీసుకెళ్లింది. గద్దెపై ప్రతిష్ఠించిన మెంటె (వెదురుబుట్ట)ను 7.48 గంటలకు తీసుకుని జంపన్న వాగు మీదుగా కన్నెపల్లికి



చేర్చారు. అనంతరం 7.58 గంటలకు సమ్మక్కను గద్దె నుంచి పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్ నేతృత్వంలోని పూజారుల బృందం గద్దె వద్ద పూజలు నిర్వహించి సమ్మక్కను అక్కడి నుంచి కదిలించారు. అక్కడి నుంచి సమ్మక్కను చిలుకలగుట్టకు చేర్చారు. మహా జాతర సందర్భంగా 1.50 కోట్ల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు.

**ట్రాఫిక్‌జామ్‌తో ఇబ్బందులు..**

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు మేడారంతాడ్వాయి, మేడారంగోవిందరావుపేట వయా నార్లాపూర్ రహదారుల్లో ట్రాఫిక్ జామ్ కావడంతో వేల సంఖ్యలో వాహనాలు సుమారు 14 గంటలపాటు నిలిచిపోయాయి. దీంతో వరంగల్, భూపాలపల్లి, కరీంనగర్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రం వాహనాల్లో బయలుదేరిన భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. ఆలస్యంగా చేరుకున్న వారు దేవతల వనప్రవేశం తర్వాత సైతం మొక్కులు చెల్లించుకున్నారు.

## ఇంటర్ చదివే ఇద్దరు పిల్లలతో సహా ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

సికింద్రాబాద్/బోడుప్పల్: కన్న తల్లి, కడుపున పుట్టిన ఇద్దరు పిల్లలు సహా ఒకరినొకరు హత్తుకుని వేగంగా వస్తున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకున్న ఘటన చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో కలకలం సృష్టించింది. శనివారం తెల్లవారు జామున చర్లపల్లిఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటీఎస్ డౌన్ లైన్‌లో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన తల్లి, ఇంటర్ చదువుతున్న పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకోవడం వెనుకగల కారణాలు ఇంకా తెలియరాలేదు. జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ బి.సాయీశ్వర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... బోడుప్పల్ సమీపంలోని చెంగిచర్ల హరితవనం కాలనీలో పిన్నింటి సురేందర్ రెడ్డి కుటుంబం ఎనిమిదేళ్లుగా నివసిస్తోంది. సురేందర్ రెడ్డి దుబాయిలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడే ఉంటున్న ఆయన ఏటా రెండు మూడు సార్లు భార్యా పిల్లల వద్దకు వచ్చి వెళ్తుంటాడు. యాదాద్రి భువనగిరి జిల్లా గొల్లపల్లికి చెందిన సురేందర్ రెడ్డి బోడుప్పల్ హరితవనంలో సొంత ఇంటిని నిర్మించుకున్నాడు.అందులో నివసిస్తున్న తన భార్య పిన్నింటి విజయ అలియాస్ విజయశాంతి రెడ్డి (38) హైటెక్ సిటీలోని ఒక ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గ్రూప్ లీడర్‌గా ఉద్యోగం చేస్తోంది. కుమార్తె చైతన్య రెడ్డి(18) పటాన్ చెరులోని నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, కుమారుడు విశాల్ రెడ్డి(17) అన్నోజిగూడలోని నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. వారిద్దరూ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నారు. భర్త దుబాయ్‌లో, పిల్లలు హాస్టల్‌లో ఉంటుండగా హరితవనంలోని సొంత ఇంటి మొదటి అంతస్తులో సురేందర్ రెడ్డి తల్లితో కలిసి విజయశాంతి రెడ్డి నివాసం ఉంటున్నారు. తన కుమార్తె చైతన్య రెడ్డికి జేఈఈ మెయిన్స్ పరీక్షలు ఉండడంతో గురువారం ఇంటికి తీసుకొచ్చింది. శుక్రవారం సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి చేరుకున్న విజయశాంతి రెడ్డి ఫ్రెష్ అయి దేవుడికి పూజలు చేసింది. అదే రోజు కొద్ది సేపటి తర్వాత తమ బంధువులు చనిపోయారని చెప్పి కాలేజీ నుంచి కుమారుడు విశాల్ రెడ్డిని కూడా తీసుకువచ్చింది. అనంతరం రాత్రి తన తల్లి పుష్పకు తమ ఆఫీసులో ఫంక్షన్ ఉందని, తనతోపాటు పిల్లలను కూడా తీసుకువెళ్తున్నట్లు చెప్పి వెళ్లిపోయింది. రాత్రి 11 గంటలకు కారు ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పార్కింగ్‌కు చేరుకుంది. కొద్ది సమయం కారులోనే గడిపిన ముగ్గురు ఆ తర్వాత రైల్వేస్టేష్రన్‌లోకి ప్రవేశించారు. శనివారం తెల్లవారు జామున 12.40 గంటల ప్రాంతంలో తల్లి ఇరువురు పిల్లలు ఒకరినొకరు గట్టిగా హత్తుకుని పట్టాలపై ప్రత్యక్షమయ్యారు. వారిని గుర్తించిన గూడ్స్ రైలు పైలట్ సుషాన్ మహాతో పలుమార్లు హారన్ చేసినా వారు పక్కకు తప్పుకోకపోగా రైలుకు ఎదురుగా పరుగు తీశారు. రైలు ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. లోకోపైలట్ వాకీటాకీ ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైల్వే పట్టాల మధ్యలో తీవ్రగాయాలతో మృతి చెందిన మూడు మృతదేహాలను గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితవనం కాలనీకి చెందిన పిన్నింటి విజయ అలియాస్ విజయశాంతి రెడ్డి, కూతురు చైతన్య రెడ్డి, కుమారుడు విశాల్ రెడ్డిగా గుర్తించి మృతదేహాలను గాంధీ మార్చురీకి తరలించారు. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారం ప్రకారం ఇది ఉద్దేశపూర్వకంగా చేసుకున్న ఆత్మహత్య ఘటనగా పోలీసులు నిర్ధారించారు. తమ కాపురంలో ఎటువంటి కలహాలు లేవని విజయశాంతి రెడ్డి భర్త సురేందర్ రెడ్డి రైల్వే పోలీసులకు తెలిపాడు. ఆత్మహత్య ఘటన అనంతరం పోలీసులు మొబైల్ ఫోన్ ద్వారా సురేందర్ రెడ్డిని సంప్రదించారు. అప్పటికే తనకు సమాచారం అందిందని తాను దుబాయ్ నుంచి ఇండియాకు బయలుదేరానని చెప్పాడు. తమ కుటుంబంలో కలహాలు, ఆర్థిక సమస్యలు ఏవీ లేవని తన భార్యా పిల్లలు ఇంత దారుణానికి ఎందుకు పాల్పడ్డారో అర్థం కావడం లేదని ఆయన పోలీసులకు తెలిపాడు. మరోవైపు తన చెల్లికి ఎలాంటి సమస్యలు లేవు అని అన్న చిరంజీవి రెడ్డి వెల్లడించారు. తన బావ, తన చెల్లిది అనోన్యో దాంపత్యమని తెలిపాడు. ఆర్థిక పరంగా ఎలాంటి సమస్యలు లేవన్నాడు. విజయశాంతి రెడ్డి హైటెక్ సిటీలోని ఒక కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగి. అందులో పనిచేస్తున్న 15 మందికి గ్రూప్ లీడర్‌గా పనిచేస్తున్నట్టు పోలీసులు గుర్తించి ఆమె మొబైల్ ఫోన్ కాల్ డేటా ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. తన మొబైల్ ఫోన్‌లో ఒక నంబర్ నుంచి సారీ మేడం ఇంకోసారి తప్పు చేయను అని ఒక మెసేజ్, గుడ్ మార్నింగ్ మేడం అని మరో మెసేజ్ ఉన్నట్టు పోలీసులు గుర్తించి వారిని పీఎస్‌కు రప్పించి విచారించే ఏర్పాట్లు చేస్తున్నారు. కారు పార్కింగ్ ఫీజు చెల్లించాలని సిబ్బంది కోరగా స్టేషన్ లోపలికి వెళ్లి వెంటనే వస్తామని చెప్పి హడావుడిగా విజయశాంతి రెడ్డి తన ఇద్దరు పిల్లలతో స్టేషన్ లోపలికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. రైల్వే స్టేషన్లోకి వెళ్లిన వారు టికెట్ బుకింగ్ కౌంటర్ల వద్ద చాలా సేపు వేచి ఉన్నట్లుగా సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. టికెట్లు తీసుకునేందుకు ప్రయత్నించిన వారు తర్వాత టికెట్లు తీసుకోకుండానే ప్లాట్ ఫారం వైపు వెళ్లిపోయినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది.




## ఒక్కరోజులో రూ.72 వేలు తగ్గిన వెండి, 2 శాతం క్షీణించిన బంగారం

### లాభాల స్వీకరణకు మొగ్గు చూపిన ఇన్వెస్టర్లు

### ఢిల్లీలో 19 శాతం తగ్గి రూ.3.12 లక్షలకు పడిపోయిన వెండి

### రూ.1.65 లక్షలకు పడిపోయిన బంగారం ధర

బంగారం, వెండి ధరలు శనివారం భారీగా పతనమయ్యాయి. గత కొన్ని రోజులుగా ఈ ఖరీదైన లోహాలు అమాంతం పెరిగిన విషయం తెలిసిందే. దీంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపుతుండటంతో రెండు రోజులుగా బంగారం, వెండి ధరలు క్షీణిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ రోజు కిలో వెండి ధర 19 శాతం నష్టపోయి రూ.3.12 లక్షలు, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2 శాతం క్షీణించి రూ.1.65 లక్షలు పలికింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం వెండి ధర కిలో 18.85 శాతం లేదా రూ.72,500 క్షీణించి రూ.3,12,000 పలికింది. గత కొన్ని రోజులుగా ఆకాశాన్నంటేలా పెరుగుతున్న వెండి ధరలు వరుసగా రెండు రోజులు భారీ నష్టాన్ని చూశాయి. గురువారం కిలో వెండి ధర రూ.4 లక్షలు దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు 11 శాతం పడిపోయాయి. కామెక్స్‌లో వెండి ధర 31 శాతం క్షీణించింది.

## చిలుకూరు అర్చకుడితో పాటు నలుగురిపై కేసు: ధర్మరక్ష సభలో విద్వేష ప్రసంగాలే కారణం!

### విద్వేష ప్రసంగాల ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు

### చిలుకూరు రంగరాజన్‌తో పాటు నలుగురిపై కేసు

### ముస్లింలపై వివాదాస్పద వ్యాఖ్యలే కారణం

### న్యాయవాది ఫిర్యాదుతో రంగారెడ్డి పోలీసుల చర్య

భాగ్యనగరంలో ఇటీవల జరిగిన 'ధర్మరక్ష సభ' రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. బాలాపూర్ వేదికగా నిర్వహించిన ఈ సభలో ముస్లింలను ఉద్దేశించి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సి.ఎస్. రంగరాజన్‌తో పాటు మరో నలుగురు ప్రముఖులపై రంగారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. షా అలీ బండకు చెందిన న్యాయవాది రెహ్మన్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదుతో జనవరి 28న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం.. చిలుకూరు అర్చకుడు రంగరాజన్, ఎంఆర్పీఎస్ నేత రవికుమార్, న్యాయవాది కరుణాసాగర్ కాశింశెట్టి, గిరిధర్ స్వామి శాస్త్రి మరికొందరు సభ్యులు కలిసి మతాల మధ్య చిచ్చు పెట్టేలా ప్రసంగించారని అభియోగాలు మోపారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 196(1), 223, 3(5) కింద కేసులను నమోదు చేశారు. ముస్లింలు, రోహింగ్యాలను ప్రమాదకరమైన వ్యక్తులుగా చిత్రీకరిస్తూ, వారిపై హింసను ప్రేరేపించేలా మాట్లాడి హైకోర్టు ఆదేశాలను వీరు ధిక్కరించారని పోలీసులు పేర్కొన్నారు. ఈ సభలో ప్రధాన వక్తగా ఉన్న గిరిధర్ స్వామి శాస్త్రి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. భారతదేశాన్ని 'హిందూ రాష్ట్రం'గా మార్చే వరకు తాను నిద్రపోనని ఆయన ప్రకటించారు. శాంతి స్థాపనపై మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాకుండా, హిందూ మహిళలు ఎక్కువ మంది పిల్లలకు జన్మనివ్వాలని, వారికి చిన్నతనం నుంచే ఆత్మరక్షణ కోసం కత్తులు, తుపాకులు వాడటం నేర్పించాలని పిలుపునిచ్చారు. సెక్యులరిజం అనే భావనను తప్పుబడుతూ, హిందూ సమాజం సంఘటితమై దాడులకు ప్రతిదాడి చేయాలని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు చిలుకూరు రంగరాజన్ భారత రాజ్యాంగంలో శ్రీరాముడిని చేర్చాలని ప్రతిపాదించగా, కరుణాసాగర్ రోహింగ్యాలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోహింగ్యాలు శరణార్థులు కాదని, వారు అక్రమ చొరబాటుదారులని, వారిని తక్షణమే గుర్తించి దేశం నుంచి పంపించేయాలని డిమాండ్ చేశారు. భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి నిర్వహించిన ఈ 'జాగో భాగ్యనగర్ – చలో బాలాపూర్' ర్యాలీలో లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ వంటి అంశాలపై కూడా వక్తలు తీవ్రంగా స్పందించారు.

## మున్సిపల్ పోరులో ఐక్యతే కీలకం

పని చేయాలని, గెలుపు అవకాశాలు ఉన్నవారికే బీ ఫాంలు జారీ చేయాలని స్పష్టం చేశారు. పార్టీ తరఫున ఏర్పాటు చేసిన ఎన్నికల వార్‌రూంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని, అవసరమైనప్పుడు వార్‌రూంనుంచి సహాయం తీసుకోవాలని ఆయన చెప్పారు. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఐక్యత కనిపించాల్సిందేనని, ఐక్యంగా పనిచేస్తే విజయం ఖాయమని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, అంతకు ముందు జరిగిన కంటోన్మెంట్ ఎన్నికలు ఈ విషయాన్ని స్పష్టంగా నిరూపించాయని ఆయన పేర్కొన్నారు. అదే సూత్రాన్ని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ పాటించాలని సూచించారు. ఇప్పటికే ఎక్కడైనా మున్సిపల్ చైర్మన్‌లు లేదా కార్పొరేషన్ మేయర్ అభ్యర్థులను ముందస్తుగా ప్రకటించి ఉంటే ఇకపై అలా చేయవద్దని సీఎం స్పష్టం చేశారు. అన్ని ఎన్నికలు పూర్తయి ఫలితాలు వచ్చిన తర్వాతే సామాజిక, స్థానిక సమీకరణలను పరిగణనలోకి తీసుకొని మేయర్లు, చైర్మన్‌లను ఎంపిక చేద్దామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో నాలుగు ఏజెన్సీలతో నిర్వహించిన సర్వే వివరాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మున్సిపాలిటీల వారీగా సమావేశంలో వివరించినట్లు సమాచారం. సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 90 శాతం స్థానాల్లో గెలిచే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభావం పెద్దగా పెరగలేదని, కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ప్రభావం కనిపించినప్పటికీ మొత్తం పాలకవర్గాలను గెలిచే స్థితిలో ఆ పార్టీలు లేవని అంచనా వేసినట్లు తెలిసింది.

## నిమ్స్‌లో చికిత్స పొందుతూ సౌమ్య తుదిశ్వాస

అక్కడికి వచ్చిన ఓ కారులో గంజాయి తరలిస్తున్నట్టు అనుమానం రావడంతో సిబ్బంది వాహనాన్ని ఆపేందుకు ప్రయత్నించారు. పోలీసులను గమనించిన స్మగ్లింగ్ ముఠా సభ్యులు అక్కడి నుంచి తప్పించుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో వారిని అడ్డుకునేందుకు ముందుకు వచ్చిన కానిస్టేబుల్ సౌమ్యను ముఠా సభ్యులు తమ కారుతో ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సహచరులు ఆమెను సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. నిమ్స్‌లో చేరినప్పటి నుంచి సౌమ్య పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. కాలేయానికి తీవ్ర గాయాలు కావడం, మెదడులో వాపు ఏర్పడటం ఆమె ఆరోగ్యాన్ని మరింత ప్రమాదంలోకి నెట్టాయి. అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ చికిత్స ఫలించక చివరకు ఆమె ప్రాణాలు విడిచినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సౌమ్యకు అండగా నిలిచారు. ఆస్పత్రిలో ఆమె చికిత్సను పర్యవేక్షిస్తూ దగ్గరుండి సహకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు నిమ్స్‌కు వచ్చి సౌమ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆమె వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.10 లక్షల సహాయాన్ని మంజూరు చేసింది. నిజామాబాద్ జిల్లా మోస్రాకు చెందిన సౌమ్యది నిరాడంబరమైన కుటుంబం. 2024లో ఎక్సైజ్ శాఖలో ఉద్యోగంలో చేరిన ఆమె, విధి నిర్వహణలో అప్రమత్తతతో పనిచేస్తూ సహచరుల మన్ననలు పొందింది. ఉద్యోగంలోకి అడుగుపెట్టి ఏడాది కూడా పూర్తికాకముందే ఆమె ప్రాణాలు కోల్పోవడం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. కుమార్తె మరణంతో తల్లిదండ్రులు, కుటుంబీకులు కన్నీటిపర్యంతమయ్యారు.

## బాధ్యత కలిగిన వ్యక్తిగా దర్యాప్తునకు సహకరిస్తా..

నాకు పంపిన లేఖలో పేర్కొన్నారు. సెక్షన్ 160 ప్రకారం నోటీసు ఇచ్చే సమయంలో వ్యక్తి వాస్తవంగా నివసిస్తున్న స్థలానికే ప్రాధాన్యత ఉంటుంది. నేను కొన్నేళ్లుగా ఎర్రవల్లిలోనే ఉంటున్నందున నా నివాసంలోనే విచారణ జరపాల్సిన బాధ్యత మీపై ఉంది'అని కేసీఆర్ పేర్కొన్నారు.

**నేడు నందినగర్‌కు కేసీఆర్**

ఫోన్ ట్యాపింగ్ అంశంలో క్రైమ్ నెం.243/2024 దర్యాప్తునకు సంబంధించి సిట్ ఎదుట హాజరు కావాల్సిందిగా జూబ్లీహిల్స్ ఏసీపీ ఈనెల 29న కేసీఆర్‌కు నోటీసులు అందజేశారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మరో రోజున హాజరవుతానని కేసీఆర్ అదేరోజు ఏసీపీకి లేఖ రాశారు. అయితే రాజ్యాంగ నిబంధనల ప్రకారం తాను ఉంటున్న ఎర్రవల్లి నివాసంలోనే విచారణ జరపాలని కేసీఆర్ కోరారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30న కేసీఆర్‌కు ఏసీపీ మరో నోటీసు జారీ చేస్తూ ఎర్రవల్లిలో విచారణ కుదరదని, నందినగర్ నివాసానికి రావాలని స్పష్టం చేశారు. ఈ నోటీసులపై కేసీఆర్ స్పందిస్తూ ఆదివారం ఏసీపీకి మరో లేఖ రాశారు. చట్టపరమైన అంశాలను పక్కన పెట్టి నందినగర్ నివాసంలో వాంగ్మూలం ఇస్తానని చెప్పారు. విచారణకు హాజరయ్యేందుకు ఎర్రవల్లి నివాసం నుంచి కేసీఆర్ ఆదివారం ఉదయం నందినగర్‌కు చేరుకోనున్నారు.

## ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం

చూపాయన్నారు. ఇటువంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, ఉమ్మ డి ప్రయోజనాల కోసం శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును బలోపేతం చేసే శక్తులకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని జై శంకర్ అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదంతో ఎదురవుతున్న సవాళ్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఆయన... దీనిని ఎదుర్కోవడానికి ప్రపంచవ్యాప్త సమన్వయ ప్రయత్నాలు జరగాలని పిలుపునిచ్చారు. రెండు ప్రాంతాలకు ఉన్న అతిపెద్ద ఉమ్మడి ముప్పు అన్ని రూపాల్లోనూ ఉన్న ఉగ్రవాదమేనని ఆయన తెలిపారు. అంతర్జాతీయ సంబంధాలను, ప్రాథమిక దౌత్య సూత్రాలను ఉల్లంఘించే సీమాంతర ఉగ్రవాదం ఏమాత్రం ఆమోదయోగ్యం కానిదని స్పష్టం చేశారు. ఉగ్రవాద బాధిత దేశాలకు తమను తాము రక్షించుకునే హక్కు ఉందని తెలిపారు. ఉగ్రవాదం పీడను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయాలని, జీరో టాలరెన్స్ విశ్వజనీన నియమావళిగా ఉండాలని జైశంకర్ అన్నారు.

**మోదీతో అరబ్ దేశాల విదేశాంగ మంత్రుల భేటీ**

భారత్ అరబ్ లీగ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి వచ్చిన మంతు్రలు అంతకు ముందు ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సుస్థిర పశ్చిమాసియా కోసం మోదీ చేస్తున్న కృషిని వారి ప్రశంసించారు. 'అరబ్ ప్రపంచం భారత్ యొక్క విస్తృత పొరుగులో ఒక భాగం. మన మధ్య లోతైన నాగరికత సంబంధాలు, ప్రజల మధ్య అనుబంధాలు, చిరకాల సోదర బంధాలు ఉన్నాయి. అలాగే శాంతి, ప్రగతి, స్థిరత్వంపై మనకు ఉమ్మడి నిబద్ధత ఉంది'అని మోదీ వారితో పేర్కొన్నారు.

## బడ్జెట్ క్వీన్ సీతారామన్

ప్రవేశపెట్టారు. మాజీ ఆర్థిక మంత్రులైన పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్‌లు సమర్పించారు. అది కూడా వివిధ ప్రధాన మంత్రుల కాలంలో. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ 1991 నుంచి 1995 వరకు ఆర్థిక మంత్రిగా ఐదు బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. కానీ నిర్మలా సీతారామన్ ప్రధాని మోదీ సారథ్యంలో వరుసగా తొమ్మిదో బడ్జెట్‌తో రికార్డు సృష్టించనున్నారు. 2019లో కేంద్రంలో రెండోసారి ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు సీతారామన్ మొదటి పూర్తిస్థాయి మహిళా ఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఆమె చేతుల మీదుగానే బడ్జెట్ ప్రయాణం సాగిపోతోంది. 2024 ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్‌తో కలిపి ఇప్పటివరకు ఎనిమిది బడ్జెట్‌లను అందించారు. స్వాతంత్ర్యానంతరం మొదటి బడ్జెట్‌ను 1947 నవంబర్ 26న దేశ తొలి ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి సమర్పించారు. అత్యధిక సమయంపాటు బడ్జెట్ ప్రసంగాన్ని చదివిన ఆర్థిక మంత్రి రికార్డు నిర్మలా సీతారామన్ పేరిటే ఉంది. 2020 ఫిబ్రవరి 1న ఆమె రెండు గంటల నలభై నిమిషాలపాటు ప్రసంగించారు. అతితక్కువ బడ్జెట్ ప్రసంగం 1977 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా హీరూభాయ్ ముల్లిజ్‌భాయ్ పేరిట ఉంది. కేవ లం 800 పదాలతో ఆయన బడ్జెట్ ప్రసంగం ముగించారు. ఫిబ్రవరి చివర్లో బడ్జెట్ ప్రవేశపెట్టే ఆనవాయితీని మోదీ సర్కారు 2017 నుంచి ఫిబ్రవరి 1కి మార్చింది.

# సైబరాబాద్‌లో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

శేరిలింగంపల్లి, జనవరి 31(వాయిస్ టుడే): గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ ఆడిటోరియంలో పోలీస్ అధికారుల పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పదవీ విరమణ చేసిన నలుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు. అనంతరం పదవీ విరమణ చేసిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేశారు.

పదవీ విరమణ చేసిన వారిలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విట్టల్ జాదవ్, కెపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సయ్యద్ నజీర్ మియా, చందానగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎన్. కిష్టయ్య, మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మహమ్మద్ అయూబ్ ఖాన్ లు ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ వేడుకలా మార్చారు. రిటైర్ అయిన సిబ్బంది డిపార్ట్మెంట్ తో తమ అమూల్యమైన అనుభవాలను పంచుకున్నారు.

ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేస్తున్న అధికారులు ఇకపై తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. విధి నిర్వహణలో వారికి వెన్నుదన్నుగా నిలిచిన



పోలీసు కుటుంబసభ్యుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి, ఎంతో మందికి న్యాయం చేశామన్న సంతృప్తితో పదవీ విరమణ పొందుతున్న అధికారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని, అలాగే పోలీస్ శాఖకు ఎప్పుడు అవసరమైతే తమ విలువైన అనుభవాలను పంచుకోవాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, ఏఓ అడ్మిన్ జ్యోతి మణి, ఏఏఓ అకౌంట్స్ శ్రీనివాసరావు , ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, సైబరాబాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## గ్యార్వి ఉత్సవాలు

జూబ్లీహిల్స్ 31 జనవరి (వాయిస్ టుడే): రహేమాత్ నగర్ డివిజన్ కార్మిక నగర్ లో గ్యార్వి ఉత్సవల్లో పాల్గున్న రహేమత్ నగర్ కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి.. సీనియర్ లీడర్ శ్రీశైలం యాదవ్.. ఎంఐఎం సీనియర్ లీడర్ సులేమాన్.. .ఈ కార్యక్రమం నిర్వహించిన కార్మిక నగర్ బస్తి అధ్యక్షుడు సబేర్.. రవిశంకర్..ఇతరులు పాల్గున్నారు.

## ఏపీ గ్రూప్-1లో ఆర్.సి. రెడ్డి IAS స్టడీ సర్కిల్ కు అసాధారణ విజయం




సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): 40 సంవత్సరాల సుదీర్ఘ విజయ పరంపరతో దక్షిణ భారతదేశంలోనే ప్రఖ్యాత పోటీ పరీక్షల శిక్షణ సంస్థగా నిలిచిన ఆర్.సి. రెడ్డి IAS స్టడీ సర్కిల్ మరోసారి తన ప్రతిభను నిరూపించుకుంది. ఇటీవల ప్రకటించిన ఏపీ గ్రూప్-1 ఫలితాల్లో మొత్తం విజేతల్లో 50 శాతం మంది ఆర్సి రెడ్డి ఐఏఎస్ సంస్థ విద్యార్థులే కావడం విశేషం. అంతేకాకుండా, గతంలో గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో అత్యధిక ర్యాంకులను సాధించి, నిరంతర విజయాలతో ముందుకు సాగుతోంది. ఇప్పుడు గ్రూప్-1 ఫలితాల్లో కూడా అదే విజయ పరంపరను కొనసాగించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఈ అసాధారణ విజయాలు విద్యార్థుల కఠిన సాధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శనం మరియు సంస్థ అందిస్తున్న నాణ్యమైన శిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ విజయాలను పురస్కరించుకొని త్వరలో సక్సెస్ మీట్ ఒ ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## యూజీసి నూతన నిబంధనలు వెంటనే అమలు చేయాలి

### ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్...



సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): యూజీసి ఇటీవల తీసుకొచ్చిన వివక్ష వ్యతిరేక నిబంధనలను అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేయాలని ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది ఈ మేరకు శనివారం ఓయూలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ నూకల మధు యాదవ్ మాట్లాడుతూ నూతన నిబంధనలపై సుప్రీంకోర్టు విధించిన స్టే ఎత్తివేసే విధంగా యూజీసి, కేంద్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య సంస్థలలో బిసి,ఎస్సి,ఎస్టి లపై జరుగుతున్న కుల వివక్షతను అడ్డుకోవడం కోసం తీసుకొచ్చిన నిబంధనలను సుప్రీం కోర్టు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్దమని, వెంటనే స్టే ఎత్తివేసి అత్యున్నత న్యాయస్థానం గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. ఎఐఓబిసి దశాబ్ద కాలంగా ఓబిసిలకు ఉన్నత విద్యాసంస్థలలో రక్షణ కల్పించాలని అనేకసార్లు డిమాండ్ చేసిందని, దానికి అనుకూలంగ ఇటీవల యూజీసి తీసుకొచ్చిన నిబంధనలలో ఓబిసిలను చేర్చారని తెలిపారు. ఓయూ ప్రెసిడెంట్ అరవింద్ మాట్లాడుతూ అనేక మంది విద్యార్థులు కుల వివక్ష ను ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకునప్పటికి అగ్రవర్ణాలు విద్యాసంస్థలలో వారి ఆధిపత్యపు ధోరణిని కొనసాగించడానికే కోర్టు ద్వార యూజీసి రెగ్యులేషన్లను అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. యూజీసి నిబంధనలు అన్ని విద్యాసంస్థలలో వెంటనే అమలు చేసి ఈక్విటీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి జెఎసి చైర్మన్ కొమ్మన బోయిన సైదులు, ఎఐఓబిసి స్పోక్ పర్సన్ చిందం మధు, ఓయూ వైస్ ప్రెసిడెంట్ సారిక ముదిరాజ్, జనరల్ సెక్రటరీ సూర్య, సెక్రటరి నాగరాజు, జాయింట్ సెక్రటరీ ఉదయ్, విద్యర్థి నాయకులు శ్రీధర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గొంతు నొక్కాలని ప్రభుత్వం కుట్ర చేస్తోంది

### ముషీరాబాద్ బిఆర్ఎస్ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్



సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ గొంతు నొక్కాలని నీచమైన కుట్ర చేస్తుందని ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ ఆరోపించారు. ఉద్యమ నేత కేసిఆర్ కు సీట్ నోటీసులు జారీతో సీఎం రేవంత్ రెడ్డి పాలన ఎంత దిగజారిందో తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి కెసిఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. అసలు విషయమే లేని ఫోన్ టాపింగ్ కేసులో ఏకంగా ఉద్యమనేతకు నోటిఫికేషన్ జారీ చేయడం దారుణమన్నారు.

# బీసీలకు బీఫామ్‌లు ఇవ్వకపోతే మూడు పార్టీలకు మూడినట్లే..

### ఏ రాజకీయ పార్టీ ఎన్ని టికెట్లు బీసీలకు ఇస్తుందో స్పష్టంగా ప్రకటించాలి...

### జనాభా దామాషా ప్రకారం వాటా కల్పించని పార్టీలు బీసీ ద్రోహులు...

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్...



సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్, కార్పొరేటర్లుగా కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి లు మూడు పార్టీలు బీసీలకు బీఫామ్ ఇవ్వకపోతే ఆ పార్టీలకు ముడినట్టేనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఉస్మానియా యూనివర్సిటీలో లోని ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ సామాజిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాంపాటి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికలకు వెళ్తుంటే ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన ప్రతిపక్ష బిఆర్ఎస్ , బిజెపి పార్టీలు కూడా ఎన్నికలకు సై అంటున్నాయని, పార్టీల పరంగా నైనా బీసీలకు జనాభా దామాష ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పిస్తామని ఏ పార్టీ ప్రకటించకపోవడం సిగ్గుచేటనీ అన్నారు. జనరల్ స్థానాలలో ఇప్పటికే నామినేషన్ వేసిన బీసీలకు బీఫాం లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జనరల్ స్థానాలు అంటే రెడ్డి, రావులవి మాత్రమే కావని జనరల్ స్థానాలలో బీసీలకు అవకాశం కల్పిస్తేనే జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా దక్కుతుందని ఆయన తెలిపారు. బీసీలను రాజకీయంగా అణిచి వేయడానికి అగ్రకుల రాజకీయ పార్టీలు సర్వేల పేరుతో బీఫామ్ లు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని, సర్వేల పేరుతో బీసీలకు టికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తే కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా కల్పిస్తామని ప్రధాన రాజకీయ పార్టీలు స్పష్టమైన తమ విధాన నిర్ణయాన్ని ప్రకటించాలని, లేనిపక్షంలో బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీసీ సామాజిక వేదిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓయు ప్రొఫెసర్లు కొండా నాగేశ్వర్, చలమల్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ పరంధాములు, బీసీ విద్యార్ది సంఘాల నాయకులు డాక్టర్ వట్టికుటి రామారావుగౌడ్, డాకర్ సాంబశివగౌడ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, జాజుల లింగంగౌడ్, స్వామిగౌడ్, నాగేశ్వరరావు, ఆర్ ఎల్.మూర్తి, సైదులు యాదవ్, దునుకు వేలాద్రి, డాక్టర్ జీవన్ మరియు విద్యార్ది నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అమీర్ పేట్ శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో పుస్తక ప్రదర్శన

హైదరాబాద్ 31 జనవరి (వాయిస్ టుడే): అమీర్ పేట్ లోని శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ తరగతులకు సంబంధించిన పాఠ్య పుస్తకాలు, కథా పుస్తకాలు, విజ్ఞాన సాహిత్యం, సాధారణ జ్ఞాన గ్రంథాలను ప్రదర్శించారు. విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పుస్తక ప్రదర్శనను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులు ఆసక్తితో పుస్తకాలను పరిశీలించగా, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.ఈ సందర్భంగాఉపాధ్యాయులు మాట్లాడుతూ, పుస్తకాలు విద్యార్థుల మేధస్సు వికాసానికి ఎంతోదోహదపడతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం వల్ల చదువుపై ఆసక్తి మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం శివరామకృష్ణ ఆర్ ఐ అనిత. ప్రిన్సిపల్ జ్యోతి..పాల్గున్నారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ వారం అన్నదానం

శేరిలింగంపల్లి, జనవరి 31(వాయిస్ టుడే): హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 169వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హోప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్ కుమార్, కొండా ప్రియాంక పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 2900 మంది పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హోప్ చైర్మన్ విజయ్ కుమార్ అభిమానూలు అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

### మందుముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంగయ్య 60 వేలు, రోహిత 60 వేలు, సంధ్య 60 వేలు, ప్రవీణ్ కుమార్ 60 వేలు, పైలా నాగరాజు 57 వేలు, గుమ్మడిల్లి మల్లేష్ 60 వేలు, గోల్కొండ జంగజంగయ్య 31వేలు, వెంకటేష్ 25 వేల చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో , ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ ,రమంతపూర్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాప్రార సాయి గౌడ్, ఆకిటి ఆగం రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రమణ, మదన్ గౌడ్,రాజేష్ , కృష్ణారెడ్డి, గుమ్మడిఎల్లి కిషోర్, జంగయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఓయూ హాస్టల్ వసతికై కొత్త వయో పరిమితి నిబంధనను వెంటనే తొలిగించాలి

## బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్...



సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు తమ స్వార్థ రాజకీయ ఆలోచనలతో హాస్టల్ వసతి లో వయోపరిమితి అనే కొత్త నిబంధనలను విధించి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ.. విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారని, తక్షణమే యూనివర్సిటీ అధికారులు నియంత్రత ధోరణి విడనాడి ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ వసతి కోసం కొత్తగా విధించిన వయోపరిమితి నిబంధనను తొలగించాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో యూనివర్సిటీ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, ఇతర యూనివర్సిటీ విద్యార్థులు మాట్లాడుతూ.. ఎంట్రన్స్ పరీక్ష లో లేని వయస్సు పరిమితి నిబంధన విద్యార్థులు అడ్మిషన్ పొందిన తరువాత ఎందుకు కొత్తగా అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. వయో పరిమితి నిబంధన అనేది ఏమైనా యూనివర్సిటీ నియమాలలో ఉందా, ఉంటే 108 సంవత్సరాల నుండి ఎందుకు అమలు చేయలేదో తెలపాలన్నారు. ఎంట్రన్స్ పరీక్ష విధానంలో ప్రత్యేకమైన వయస్సు నిబంధన ఏమైనా పెడితే ఎంత వయస్సు కలవారు మాత్రమే పరీక్ష కు అర్హులని పెట్టారో తెలపాలన్నారు. యూనివర్సిటీ జూ+జజు 2025-2026 సంవత్సరం లో ఎన్ని సీట్లకి పరీక్షలు నిర్వహించడం జరిగింది, వాటిలో ఎంత మందికి విద్యార్థులు సీట్లు పొందారు, ఎంత మందికి హాస్టల్ వసతిని కల్పించారని ప్రశ్నించారు. అధికారులు హాస్టల్ వసతులలో వయో పరిమితి అనే కొత్త నిబంధనను తయారు చేసి కొత్త ఉస్మానియా యూనివర్సిటీ రాజ్యాంగం ద్వారా ప్రవేశ పెట్టారా అని ప్రశ్నించారు. అడ్మిషన్ పొందిన విద్యార్థులలో ఎంత మంది సీట్ రద్దు చేసుకొని వెళ్లారు, ఎందుకు పోయారో తెలుసా, ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల నియంతృత్వ ధోరణి, స్వార్థపూరితమైన ఆలోచనల వల్ల విద్యార్థులు బలయ్యారని దుయ్యబట్టారు. ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా చదువుకోవచ్చు అని యూనివర్సిటీ లో సీట్ పొందిన ప్రతి విద్యార్థి కి హాస్టల్ వసతి కలిపించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లోని ఉమ్మడి పది జిల్లాల నుండి గ్రామీణ నేపథ్యం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులు కష్టపడి చదువుకొని యూనివర్సిటీ లో సీటు సంపాదిస్తే, ఇక్కడికి రాగానే యూనివర్సిటీ పరిపాలన అధికారులు, హాస్టల్ చీఫ్ వార్డెన్ ల సొంత నిర్ణయాలతో విద్యార్థులకి హాస్టల్ వసతి కల్పించకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. యూనివర్సిటీ లో చదువుకునే విద్యార్థుల సంఖ్యను తగ్గించి, అట్టడుగు వర్గాలను, బలహీన వర్గాలను విద్య ను దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. నిన్నటికి నిన్న ఆర్ట్స్ కళాశాలలో చదువుకునే పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు మాకు హాస్టల్ వసతి కల్పించడం లేదని అడ్మిషన్ రద్దు చేసుకొని పోవడం జరిగిందన్నారు. ఇది విద్య ప్రమాణాలు తగ్గించే కుట్ర అని అన్నారు. విద్యార్థుల హక్కులను కాలేరాసే యూనివర్సిటీ రాజ్యాంగం కొత్త గా అమలు చేస్తున్న చీఫ్ వార్డెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ లు ఈ సంఘటనలకు నైతిక బాధ్యత వహించాలన్నారు. హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు అందరూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లే అనే సోయి కూడ లేకుండా దుర్మార్గంగా వ్యవహరించడం చాలా అన్యాయం అని అన్నారు. యూనివర్సిటీ హాస్టల్ లో చాలా సమస్య లు ఉన్నాయనీ, నాణ్యమైన భోజనం, మెనూ ప్రకారం అందించకుండా, రుచికరమైన వంటలు చేయకుండా, మెరుగైన మౌలిక వసతులను కల్పించకుండా, ప్రతి నెల మెస్ బిల్లు విద్యార్థులు చెల్లించినప్పటికి ఎందుకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించడం లేదో తెలియజేయాలన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక నియంతృత్వ ధోరణి గా వ్యవహారిస్తున్నారనీ, ప్రతి విద్యార్థి తరగతులకి తప్పనిసరిగా హాజరు కావాలనే యూజీసీ నిబంధన ఇన్ని సంవత్సరాలనుండి ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. ప్రతి విద్యార్థి ఆర్ట్స్ కళాశాల కి వస్తే నాణ్యమైన విద్యను అందించడం లేదనీ, ప్రతిభావంతులైన ప్రొఫెసర్ లు లేరు, ప్రతి విద్యార్థి కి ఒక కంప్యూటర్ ఇవ్వాలని, వాళ్ళకి సాంకేతిక, వృత్తి నైపుణ్య విద్య లో ప్రావీణ్యం పొందే విధంగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థి కి ప్రతి నెల ఫెలోషిప్ లు 10000 రూపాయలు, పరిశోదక విద్యార్థులకి ప్రతి నెల 20000 రూపాయలు ఇవ్వాలన్నారు. మెరుగైన విద్య సదుపాయాలు కల్పించకుండ విద్యార్థులను కళాశాలకు తప్పనిసరిగా రావాలి 75% హాజరు శాతం ఉండాలి అనే నిబంధనను హుకుం జరిచేయడం వారి నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలు కు సన్నాహక సిద్ధం అవుతున్నారనీ,కొందరు పరిశోదనలు చేస్తున్నారనీ, ఎవరుసమయం వృధా చేయడం లేదని తెలుసుకోవాలన్నారు. హాజరు శాతం విధానం తొలిగించి, అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి కి హాస్టల్ వసతిని కల్పించాలి అని వారు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రశ్నించే విద్యార్థి గొంతులను అణిచివేయాలని, విద్యార్థి రాజకీయాలు చేయకూడదు అని కుట్ర చేస్తున్న యూనివర్సిటీ అధికారులకి, ప్రిన్సిపాల్ కి ఒక్కటే చెపుతున్నాము మీరు మూలాలు మర్చిపోయి, అణచివేత ధోరణి కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదనీ హెచ్చరించారు. విద్యార్థుల ప్రజాస్వామ్యం హక్కులను అణచివేయకుండా, కాపాడాలని, నిర్భంధం ఎక్కువ అయితే ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపాడుతాయన్నారు. యూనివర్సిటీ ప్రమాణలను పెంపొందించే విధంగా పరిపాలన విధానాలు, ఆలోచనలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ~ఖాదీజూూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు, యూనివర్సిటీ విద్యార్థులు ఆవుల శ్రీధర్, శివ యాదవ్, చిందం మధు,మహేష్, షారుక్, నవీన్, ప్రవీణ్, శివ, శశి కుమార్, గోపాల్, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పారశాల విద్యార్థులకు 2.2 కోట్ల ప్రతిభా పురస్కారాలు

### ...చదువుకో తెలంగాణ
### -- శ్రీరామ్ లైఫ్ మిషన్ 10వ క్లాస్ ప్రారంభం

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'చదువుకో తెలంగాణ -- శ్రీరామ్ లైఫ్ మిషన్ 10వ క్లాస్' అనే మెగా ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతదేశంలోనే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం చేపడుతున్న అతిపెద్ద ప్రోత్సాహక కార్యక్రమంగా ఇది నిలవనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ప్రముఖ సామాజికవేత్త ప్రొఫెసర్ కోదండరాం జనవరి 31, 2026న ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం రూ. 2.2 కోట్ల వరకు నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నారు. రాష్ట్ర స్థాయి ప్రభుత్వ పాఠశాల టాపర్‌కు రూ.5 లక్షలు, రెండో టాపర్‌కు రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, ప్రతి నియోజకవర్గ టాపర్‌కు రూ.1 లక్ష, ప్రతి మండల టాపర్‌కు రూ.10,000 నగదు బహుమతులు అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న 6,000కు పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 3.30 లక్షల మంది 10వ తరగతి విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉంది. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడటానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వచ్చే రెండు నెలలు విద్యార్థులు కష్టపడి చదివి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ చిట్స్ హైదరాబాద్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జె. భాస్కర్, డీజీఎంలు ఎన్. మురళి, కె. రాజశేఖర్, ఎల్. వెంకట కృష్ణ, డివిజనల్ మేనేజర్ పీ. సతీష్, సీనియర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్. జస్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదు యువత స్కిల్స్ పెంపొందించుకోవాలి

### జాబ్ మేళాలో శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 31(వాయిస్ టుడే): చదువు ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని, నేటి పోటీ సమాజానికి అనుగుణంగా యువత స్కిల్స్ పెంపొందించుకోవాలని శ్రీ వేంకటేశ్వర విద్యాసంస్థల చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి అన్నారు. నారాయణగూడ లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఆఫ్ కామర్స్ లో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగ యువత, విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. హెచ్ఆర్, మార్కెటింగ్, సేల్స్, బీపీఓ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. వంద మందికి పైగా విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభా పాఠవాలను చాటుకున్నారు. నిరుద్యోగం దేశాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్యలలో ఒకటని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ఉద్యోగాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా ప్రైవేట్ రంగ సంస్థల్లో రాణించే విధంగా స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇంటర్వ్యూల అంచనా ప్రక్రియల్లో పాల్గొని వాస్తవిక నియామక అనుభవాన్ని పొందారు. కళాశాల అందించే సమగ్ర విద్యా వాతావరణాన్ని, పరిశ్రమకు అనుగుణమైన శిక్షణను ప్రతిబింబిస్తూ అనేక మంది విద్యార్థులను తమ కలల ఉద్యోగాలకు మరింత చేరువ చేసింది. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, నిరుద్యగ యువత పాల్గొన్నారు.



## లక్ష్యసాధనలో విద్యార్థులు ముందుండాలి

### ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. నరేష్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 31: వాయిస్ టుడే : విద్యార్థులు సరైన లక్ష్యాల్ని ఎంచుకుని శ్రమించి వాటిని చేరుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.నరేష్ రెడ్డి సూచించారు. శనివారం బర్కత్ పుర లోని తెలంగాణ యువతి మండలి శ్రీమతి ఎ.శ్యామలదేవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి అధ్యక్షతన 'నైపుణ్యాల సమన్వయం విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీయడానికి ఒక పరివర్తనాత్మక విధానం' అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకున్నప్పుడే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యా, ఉపాధి రంగంలో నైపుణ్యాభివృద్ధి అనేది ఎంతో కీలకమైనదని, విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు శోధనా సామర్థ్యాలను పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్ అంతా యువతరానిదేనని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సంగీత, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ జి. దామోదర్, గీతారాణి, తెలంగాణ యువతి మండలి అధ్యక్షురాలు ఆర్. పద్మజ మల్లికార్జున్, కార్యదర్శి నివేదిత కుమార్, కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి.వసుంధర, ప్రిన్సిపల్ బి.లావణ్య కుమారి, లెక్చరర్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కై సమ్మక్క సారమ్మలకు మొక్కులు

### బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్

హైదరాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధనకై వనదేవతులైనటువంటి సమ్మక్క సారమ్మలకు మొక్కులు చెల్లించుకున్నామని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం మేడారం సమ్మక్క సారమ్మ లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బాలరాజు గౌడ్ మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవమైనటువంటి సమ్మక్క సారమ్మల చల్లని దీవెనలతో బహుజనులకు రాజ్యాధికారం రావాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన ముఖ్య లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆ దిశగా బహుజనలకు శక్తిని ప్రసాదించాలని అమ్మవార్లను పూజించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లు యెలి కట్టె విజయ్ కుమార్ గౌడ్, ఎస్ దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బైరు శేఖర్ గంగపుత్ర , సింగం నాగేష్ గౌడ్, బాలగొని వెంకటేష్ గౌడ్, పోతగని ఐలేన్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ. ఆర్. ఓ. లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు ముందు గా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకుగాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. 40 సంవత్సరాల లోపల ఉన్న మహిళల మ్యాపింగ్ ను వారి తల్లిదండ్రుల వివరాల ఆధారంగా చేయాలని, బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫారం 6,7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని, బ్లర్డ్ ఫోటోస్, డబుల్ ఎంట్రీలపై దృష్టి సాధించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,ఎన్నికల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తమ అనుభవాలను సమాజానికి ఉపయోగించాలి

## సీపీ అవినాష్ మహంతి...

## పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించిన సీపీ



సికింద్రాబాద్, జనవరి 31 (వాయిస్ టుడే ప్రతినిధి): పదవీ విరమణ తర్వాత సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలని, వారి కుటుంబాలపై దృష్టి పెట్టాలని, సమాజ సేవలో పాల్గొని, సమాజానికి తమ అనుభవ సంపదను ఉపయోగించాలని మల్కాజ్గిరి సిపీ అవినాష్ మహంతి సూచించారు. ఈ మేరకు శనివారం నేరడ్మేట్ కార్యాలయంలో పదవీ విరమణ పొందుతున్న షీ టీమ్ ఎస్సై ఎండీ.హబీబ్, అంబర్పేట్ ఆర్ఎస్ఐ కార్ వి.సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ కె. సుబ్బారావు, అంబర్పేట్ ఆర్ఎస్ఐ కార్ ఎల్. బుచ్చయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవినాష్ మహంతి మాట్లాడుతూ.. పదవి విరమణ పొందిన అధికారులు వారి బాధ్యతల పట్ల సర్వీస్ కాలంలో అచంచలమైన అంకితభావం, నిబద్ధతను అందించి, శాంతిభద్రతలను కాపాడటంలో వారి కీలక పాత్రలను, శాఖ వృద్ధి, సామర్థ్యం కోసం వారి గణనీయమైన కృషిని ఆయన కొనియాడి వారికి కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ అంటే పోలీసు శాఖను వదిలి వెళ్లడమే కాదు, విలువైన అనుభవాన్ని కూడా తీసుకోవడమేనని అన్నారు. పదవీ విరమణ చేసిన అధికారికి మంచి ఆరోగ్యం కావాలని, పదవీ విరమణ తర్వాత కూడా ఏదో ఒక విధంగా సమాజానికి తోడ్పడాలని ఆయన వారిని ప్రోత్సహించారు. పదవీ విరమణ చేసిన అధికారులతో వారి కుటుంబ సభ్యులు, సహచరులు చేరి, హృదయపూర్వకమైన, భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించడంతో పదవీ విరమణ కార్యక్రమం చిరస్మరణీయంగా మారింది. ఈ కార్యక్రమంలోఎస్బి డిసిపి జి. నరసింహ రెడ్డి, అడ్మిన్ ఎడిసిపి శివ కుమార్, సిఎఓలు శ్రీనివాస్, పుష్పరాజ్, సిహెచ్.భద్రారెడ్డి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కృష్ణారెడ్డి, కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్లు హాజరై పదవీ విరమణ చేసిన అధికారులకు తమ ప్రశంసలు అందించారు.



## శోభాయాత్ర ఏర్పాట్లు పరిశీలించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**అధికసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకోవాలన్న సుడా చైర్మన్**

కరీంనగర్,జనవరి31(వాయిస్ టుడే): మార్కెట్ రోడ్డు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల చివరి ఘట్టం శోభాయాత్ర ఆదివారం సాయంత్రం 7 గంటలకు మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమై మార్కెట్ రోడ్డు వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అత్యంత వైభవోపేతంగా సాగుతుందని ఈ శోభాయాత్ర లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యే అవకాశం పొందాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. మార్క్ ఫెడ్ గ్రౌండ్ లో ఏర్పాట్లను పరిశీలించి ఎండోమెంట్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.వంశపార ట్రస్టు సభ్యులు చకిలం గంగాధర్,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఉత్సవ కమిటి సభ్యులు సిరిపురం మనోజ్,కోమళ్ళ శిరీష,ఉప్పల బాలాజి,స్వప్న,రమేష్ పాల్గొన్నారు.



## ఒక్కసారి గోపు మల్లారెడ్డికి అవకాశం ఇవ్వండి

**అల్గునూరు ఓటర్లను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

అల్గునూర్,జనవరి31(వాయిస్ టుడే):కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి కార్పొరేటర్ గా అవకాశం కల్పించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అల్గునూరు ఓటర్లను కోరారు. అల్గునూరు లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు.పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్న పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు.ఈ ఎన్నికల్లో కార్పొరేటర్ గా గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే శీఘ్రగతిన డివిజన్ అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి,డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్,డివిజన్ మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్,పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణరెడ్డి,చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి,దాసం నాగేందర్, జాప రాఘవరెడ్డి,జాప మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి,సింగం శ్రీనివాస్,ప్రశాంత్ గౌడ్,ముంజ స్వాతి-శ్రీకాంత్ గౌడ్,అట్ల అనిల్ కుమార్,తొర్తి అరవింద్,ఐతం మహేశ్ పాల్గొన్నారు.

## ప్రధాన పార్టీలు బీసీలకు టికెట్లు ఇవ్వాల్సిందే

**బీసీ నాయకులు దొగ్గలి శ్రీధర్ డిమాండ్**



కరీంనగర్,జనవరి31(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 56 శాతం టికెట్లు కేటాయింపుకుఅన్ని ప్రధాన పార్టీలు కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారు.బీసీలకు రాజకీయ అవకాశాలు పెంచడానికి పార్టీలపరంగా న్యాయం జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను కోరామని అన్నారు.పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 56 శాతం బి ఫాములు బీసీలకు ఇవ్వాలని అన్ని ప్రధాన పార్టీలను డిమాండ్ చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

**హస్తం పార్టీ లో చేరికల జాతర**

**కాంగ్రెస్ పార్టీ లో చేరిన 27 వార్డు బుట్టి లావణ్య-రమేష్**

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ;జనవరి 31 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ 27 వార్డు కు చెందిన బుట్టి లావణ్య-రమేష్ లు రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు.గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వం వేములవాడ అభివృద్ధి ని విస్మరిం చిందని కేవలం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వం లో వేములవాడ పట్టణం లో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని వారు అన్నారు. వేముల వాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్ మేయర్, 3 చైర్మన్ పీఠాలు బీజేపీవే..

**అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మన లక్ష్యం**

**గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం**

**టిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం**

**తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**

**డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలించండి**

**సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**



కరీంనగర్,జనవరి31(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠంతోపాటు 3 మున్సిపాలిటీల్లో చైర్మన్ స్థానాలను బీజేపీ విజయం కైవసం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సర్వేల్లో వెల్లడైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ లోని శుభం కన్వెన్షన్ లో కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంఛార్జీలు, కన్వీనర్లు,కో కన్వీనర్ల సమావేశం నిర్వహించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి,పార్టీ సీనియర్ నేతలు సాయిని మల్లేశం,గుజ్జ శ్రీను,ఇనుగొండ నాగేశ్వరరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులవల్లనేని స్పష్టం చేశారు.ఈ అభివృద్ధి ఆగకూడదంటే బీజేపీకి ఓటేసి ఆశీర్వదించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం చేయాలని కోరారు.బీజేపీని నమ్ముకుని కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకే టిక్కెట్ల విషయంలో అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ లో 80 శాతంపైగా టిక్కెట్లు వారికే ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.గెలిచే అవకాశం లేని మిగిలిన స్థానాల్లో మాత్రమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.ఆయా చోట్ల టిక్కెట్లు రాని బీజేపీ కార్యకర్తలు బాధపడాల్సిన అవసరం లేదన్నారు.నామినేటెడ్ పోస్టులతోపాటు పార్టీ పదవులిచ్చి వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తొందరపడి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేసే బాధ్యత కార్యకర్తలదేనన్నారు. టిక్కెట్ ఆశించి భంగపడిన కార్యకర్తలను సముదాయించి డివిజన్ లో బీజేపీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేసేలా చూడాలని కోరారు.

## అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ఈవో పదవి విరమణ



వేములవాడ జనవరి 31 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ఈవో గా పనిచేస్తున్న నాగరం శ్రీనివాస్ పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక ఆలయ ఉద్యోగులు, స్థానిక గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ జన్మదిన వేడుకలు

నర్సాపూర్ (వాయిస్ టుడే): నియోజకవర్గం లోని హత్నూర మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆశన్నగౌడ్ జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదినం వేడుకల్లో హత్నూర మీడియా మిత్రులుశాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఆశాన్న గౌడ్ మాట్లాడుతూ తనను గుర్తించి తన దగ్గరికి వచ్చి తనను సన్మానించినందుకు ప్రత్యేకంగా మీడియా మిత్రులకు ప్రతేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో షేర్కంపల్లి సర్పంచ్ మన్య శ్రీనివాస్ నాగభూషణం గౌడ్ జంగా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం కప్ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు

**మల్కపేట్ సర్పంచ్ బోయిని దేవరాజు ముదిరాజ్**

కొనరావుపేట; జనవరి 31 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రం లో నిర్వహించి నటు వంటి సీఎం కప్ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారు లకు బహుమ తులను అందిచి క్రీడాకారుల ను ప్రోత్సహించిన మల్కపేట గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బోయిని దేవరాజు ముదిరాజ్ విద్య తో పాటు యువత క్రీడల్లో రాణించి మంచి ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు రానున్న రోజుల్లో క్రీడాకారులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సూచించారు.యువకులు ఇలాగే క్రీడల్లో రాణిస్తూ మండల, జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి లో మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రూ. 2,50,000 ఎల్ ఓసిలను మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

సిరిసిల్ల; జనవరి 31 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి, కెసిఆర్ నగర్ చెందిన బేబీ అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి లోని వైద్య సిబ్బందితో మాట్లాడి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2,50,000 ఆర్థిక సహాయం గా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అ సమానతల సమాజంలో గద్దర్‌ది అ సామాన్య పోరాటం

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి**



ఎల్లారెడ్డిపేట;జనవరి 31 (వాయిస్ టుడే): అ సమాన తల సమాజం లో గద్దర్ తన జననం నుంచి మరణం వరకు అ సామాన్య పోరాటం సాగించారని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రామచంద్రం అన్నారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి సందర్భం గా మాల మహానాడు ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రోడ్డ రామచంద్రం మాట్లాడుతూ, 1949 లో నిరుపేద కుటుంబం లో జన్మించిన గద్దర్ పాలకులు, భూస్వాముల అణచివేత, దోపిడీని ధిక్కరించారని నూనూగు మీసాల వయసు నుంచే బీఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రలను అర్థమయ్యే రీతి లో ఒగ్గు కథలు, బుర్ర కథల రూపం లో వినిపించి మట్టి మనుషుల్లో చైతన్యం రగిలించారు. గోసి, గొంగళి, కాళ్లకు గజ్జెలు, చేతి కర్ర, ఎర్రజెండా కలగలిపిన ఆహార్యంతో గద్దర్ ఒక ట్రెండ్ ను సృష్టిం చారన్నారు.'అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా' పాటలో ఒకవైపు ఆవేదన చెందుతూనే, మరోవైపు 'ఎట్టోళ్ల మట్టి చిప్పవు.. గాయిదోళ్ల గండ్ర గొడ్డలివి' అంటూ తిరుగు బాటు ను నేర్పడం గద్దర్ కే చెల్లిందన్నారు ప్రభుత్వమిచ్చే 'నంది అవార్డు'ను తిరస్కరించి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించు కున్నారు. జీవితమంతా ప్రజా పోరాటాల్లో గడిపిన గద్దర్ ను రాజ్యం 75 ఏండ్ల వయస్సు వరకు 32 పోలీసు కేసులతో వెంటాడింది. తుపాకీ గుండ్లను ఎదుర్కొన్న గద్దర్ 'నన్నూ గన్న తల్లూలారా, తెలుగూ తల్లి పల్లెల్లారా.. మీ పాటనై వస్తున్నానమ్మో మా అమ్మాల్లారా' అంటూ ప్రజల వెంట నడిచారు. నక్సల్, మావోయిస్టు ఉద్యమ పంథాలో నడిచిన గద్దర్ 70 ఏండ్లు నిండాక తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు,భారత రాజ్యాంగమే మనకు రక్ష.. ఓట్ల విప్లవానికి సిద్ధం కావాలంటూ తన జీవిత చరమాంకంలో పిలుపునివ్వడం అంటే బహుజనులను రాజ్యాధికారం వైపు పయనించమన్నట్టే. అదే ఆయన చివరి సందేశంగా భావించాలన్నారు. తన జీవిత కాలమంతా పోరుబాటలో నడిచిన గద్దర్ 2023, ఆగస్టు 6న అనారోగ్యంతో తుదిశ్వాసను విడిచారన్నారు. ప్రతిభావంతులకు గద్దర్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించడం జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వము నిర్ణయించడం పట్ల సి ఎం రేవంత్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల రాజ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి బండారి బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జంగ బుచ్చి రెడ్డి, బాబు, నెమలికొండ సత్తయ్య , రవి, నరేష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని గద్దర్ కు నివాళులర్పించారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**నందికొండలో అభ్యర్థులకు అవగాహన సదస్సు**

**మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరిక**

**గొడవలకు తావులేకుండా సామరస్యంగా మెలగాలని**

**నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్**



నాగార్జునసాగర్,జనవరి 31 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ముగిసేలా సహకరించాలని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ పిలుపునిచ్చారు శనివారం హిల్ కాలనీ ఆరవ వార్డు బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన అభ్యర్థుల అవగాహన సదస్సులో నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ మాట్లాడుతూ,ఎన్నికల ప్రచారంలో కానీ, పోలింగ్ సమయంలో కానీ అభ్యర్థులు చిన్న చిన్న కారణాలతో గొడవలకు దిగవద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలే తప్ప,చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవాల్సిన బాధ్యత అభ్యర్థులపై ఉందన్నారు.

**యువత భవిష్యత్తుపై బాధ్యత వహించాలి**

ముఖ్యంగా 25 నుంచి 30 ఏళ్ల వయస్సు గల యువత పట్ల రాజకీయ నాయకులు బాధ్యతగా ఉండాలని సీఐ కోరారు, ఎన్నికల పేరుతో యువతను చెడు వ్యసనాల వైపు మళ్లించవద్దని హితవు పలికారు,విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది వారి భవిష్యత్తును నాశనం చేసే పనులకు ఎవరూ పాల్పడకూడదు అని ఆయన స్పష్టం చేశారు,అనంతరం పట్టణ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నరసింహారావు చెరుకుపల్లి వాసు,రంగారెడ్డి, సతీష్,మహిళా అధ్యక్షురాలు నిర్మల,జానీ, ఆదాస్,విక్రమ్ స్థానిక అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్-XIIలో భాగంగా 58 మంది బాలకార్మికులకు విముక్తి : ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 31:బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్–XIIలో భాగంగా 01.01.2026 నుండి 31.01.2026 వరకు జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పరిశ్రమలు,వ్యాపార సముదాయాలలో దాడులు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం ఐదు బృందాలను ఈ దాడులను నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని,నెల రోజుల పాటు జరిగిన ఈ దాడులలో భాగంగా మొత్తం 58 మంది బాలకార్మికులను పట్టుకొని వారికి విముక్తి కలిగించడం జరిగిందని తెలిపారు.ఇందులో 09 మంది బాలికలు ఉండగా 49 మంది బాలురు ఉన్నారు.ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన 04 బాలికలు, 27 మంది బాలురలను గుర్తించినట్లు తెలిపారు.బాలబాలికలను పనిలో పెట్టుకున్న యాజమానులపై కేసులు నమోదు చేశామన్నారు.జిల్లాలో మొత్తం 36 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ –XII బృందం పట్టుకున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడం జరిగిందని తెలియజేసారు.అనంతరం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100 నకు గానీ 1098కి గానీ ఫోన్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఆపరేషన్ స్మైల్ –XII నకు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి నోడల్ అధికారిగా వ్యవహరించారు.ఆపరేషన్ స్మైల్ బృందంలో పనిచేసి బాలకార్మికులకు విముక్తి కలిగేలా బాధ్యతలు నిర్వర్తించిన షీటీం ఇన్స్పెక్టర్ రాము,ఆరెఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ, సతీష్, శ్రావణ్,రాఘవయ్య,సమ్మిరెడ్డి,లక్ష్మణ్,ఏఎస్సై నాగయ్య,పీసీలు మల్లికాంబ,రాంబాబులను ఈ సందర్భంగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి 10వ వార్డ్ అభివృద్ధి చెయ్యాలని సంకల్పంతో బీసీ జేఏసీ ఉపా అధ్యక్షుడు మొహమ్మద్ ఇమ్రాన్



ఝురాసంగం జనవరి 31 (వాయిస్ టుడే ): జహీరాబాద్ గాంధీనగర్ కాలనీ గుల్షన్ నగర్ కాలనీ జమాలి కాలనీ సలాంనగర్ కాలనీ బందెల్లి కాలనీ బాబు మోహన్ కాలనీ టెక్నీషియన్ కాలనీ హరీష్ మహేంద్ర డ్రీమ్ ఇండియా కాలోని రాచన్నపేట్ ఈ నగరాన్ని సస్యశ్యామలంగా పనిచేసి ప్రజల ఆశీస్సులతో ముందుకు వెళ్దాం అనుకుంటే బిఆర్ఎస్ పార్టీ బి ఫామ్ ఇవ్వకపోవడం ప్రతి కార్యకర్త కష్టపడ్డ పార్టీ బీఫామ్ నుండి పోటీ చేసి ఘనవిజయం సాధించాలని ఆశీస్తాడు ఆ ప్రయత్నంలో పార్టీ పెద్దలు10 వ వార్డ్ లో దాదాపు పదిమంది పార్టీ కార్యకర్తలుగా పార్టీ పని చేసినప్పటికీ గుర్తించకపోవడం కార్యకర్తలకు పక్కనపెట్టి బయటి వారికి బి ఫామ్ ఇవ్వడం 10 నంబర్ వార్డ్ ప్రజలకు పార్టీ నిరాశపరిచింది మా బీసీ జేఏసీ పెద్దలకు చాలా నిరాశ పరిచింది మా బీసీ జేఏసీ పెద్దల సలహా సూచనలు మేరకు భవిష్యత్ కార్యాచరణ గురించి మరింతగా రెండు మూడు రోజుల్లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది అలాగే మా 10 వ నంబర్ వార్డ్ ప్రజలతో మరియు కార్యకర్తలతో సాంప్రదించి ఒక నిర్ణయానికి వస్తాం ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ అధ్యక్షుడు కొండాపురం నరసింహులు జేఏసీ చైర్మన్ డాక్టర్ పెద్ద గొల్ల నారాయణ,, ఉపాధ్యక్షులు వడ్డే శేఖర్,, బుడగజంగం మాదినం శివప్రసాద్, దిలీప్ , కోహిర్ శివ,, రాములు, తదిపర్లు పాల్గొన్నారు.



## బోరుపట్ల కల్లు దుకాణాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ శాఖ అధికారులు

నర్సాపూర్ (వాయిస్ టుడే): నియోజకవర్గంలోని బోరపట్ల గ్రామంలో గీత కార్మిక శాఖ సహకార సంఘం సొసైటీ ఉపాధ్యక్షులు అంజా గౌడ్ గ్రామస్తులు ఒప్పందం ప్రకారం కల్లు దుకాణం కొనసాగుతుండగా శనివారం నాడు బోరపట్ల A సొసైటీ సభ్యులు ఎక్సైజ్ వారికి తప్పుడు ప్రచారం చేసినందుకు కల్లు దుకాణాన్ని ధ్వంసం తన కళ్ళు దుకాణాన్ని ధ్వంసం చేశారని గీతా పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు అంజా గౌడ్ ఆరోపించారు ఈ సందర్భంగా అంజా గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామ పెద్దల సమక్షంలో తాను దుకాణం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు.దీని ఓర్వలేక కొంతమంది A సొసైటీ సభ్యులు లేనిపోని తప్పుడు ప్రచారాలు కల్పిస్తూ వారికి సమాచారం ఇచ్చినందుకు ఎక్సైజ్ శాఖ వారుఆయన సిబ్బంది వచ్చి కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారని అంజాగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ సూపర్డెంట్ వారి సిబ్బందితో కలిసి బోరుపట్ల గ్రామానికి వచ్చి గ్రామ పాలకవర్గం ప్రజల సమక్షంలో మాట్లాడి మకు న్యాయం చేసే విధంగా చూడాలని ఆయనఆవేదన వ్యక్తం చేశారు.



## భక్తిశ్రద్ధలతో శని త్రయోదశి వేడుకలు

**స్వామివారికి తైలాభిషేకం.. మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

వాయిస్ టుడే ఝురాసంగం జనవరి 31 సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం బర్దిపూర్ గ్రామ పరిధిలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఉన్న శనీశ్వర స్వామి ఘాట్ వద్ద శని త్రయోదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, నిర్వహించారు. మాతృశ్రీ అనసూయ మాత, పూజ్య శ్రీ నందిని శ్రీగిరి మాతాజీలు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. శనివారం, త్రయోదశి సందర్భంగా స్వామివారికి అర్చకులు శ్రీపాద స్వామి బృందం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. శనీశ్వర స్వామికి నువ్వుల నూనెతో విశేష తైలాభిషేకం, నల్ల పుష్పాలతో అలంకరణ, దీపారాధన భక్తిపూర్వకంగా చేశారు. స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమ కుటుంబ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, ఉండాలని శనీశ్వర స్వామికి వేడుకున్నారు. జహీరాబాద్, బర్దిపూర్, చిలేపల్లి తాండ, పొట్టిపల్లి, ఝురాసంగం, మాచునూరు, ఎల్గోయి, జీర్లపల్లి, కృష్ణాపూర్, కుప్పానగర్, తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించుకున్నారు.




## పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 31: పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి శనివారం తో పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్సై,ఒక ఏఆర్ఎస్సై ను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఘనంగా సత్కరించారు.43 సంవత్సరాలు పోలీసు శాఖలో పనిచేసి ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై మంచా నాయక్ ను,41 సంవత్సరాలు తమ సేవలను అందించి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఆర్ఎస్సై సూర్యనారాయణ లు శనివారం పదవీ విరమణ పొందడం జరిగింది. పదవీ విరమణ పొందిన ఈ ఇద్దరు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.ఎంతో కాలంగా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్పూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.పదవీ విరమణ అనంతరం వారికి ప్రభుత్వం నుంచి అందవలసిన ప్రతిఫలాలు త్వరితగతిన అందేలా చూడాలని కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,జిల్లా పోలీస్ అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందుతున్న జిఎం(ఫైనాన్స్) ఎం .సుబ్బారావుకి ఆత్మీయ సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 31: శనివారం పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావు ని శనివారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు ఐడపిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈడఎం) ఎం.తిరుమల రావు జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) ఎం.సుబ్బారావు కి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈడఎం) ఎం.తిరుమల రావు వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ సుమారు 37 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో ఎం.సుబ్బారావు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, ఫైనాన్స్ విభాగం లో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు ఈ కార్యక్రమములో డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిడపి) కే.వెంకటేశ్వర్లు డైరక్టర్ (ఈడఎం) ఎం.తిరుమల రావుతో పాటు జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే. సాయిబాబు, జిఎం(పర్సనల్) ఐఆర్డపిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఢ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ ఢ ఆర్సి ఏ.జి.ఎం.మురళీధర రావు, జిఎం(ఎంఎస్) బొజ్జ రవి, జిఎం(సిహెచ్పి) పి.ఎలిషా, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, జిఎం(ఐడపిఎం) సిహెచ్.శ్రీహరి, జిఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాధం, జిఎం(ఈడఎం) పి.మురళీ కృష్ణ, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జిఎం(పిడపి) జి.దేవేందర్, జిఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, ఇతర జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు అండగా ఉంటా..

**మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా**




నర్సాపూర్ ( వాయిస్ టుడే): నర్సాపూర్నియోజకవర్గ పరిధిలోని శివంపేట మండల కేంద్రంలో శివంపేట గ్రామంలో మొన్న జరిగిన స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికలో ప్రముఖ సంఘసేవకులు గౌరవ తాజా మాజీ గ్రాజ పబ్బ మహేష్ గుప్తా ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన స్వంత నిధులనుండి 15000 పదిహేను వేల రూపాయలు అందిస్తానని తెలియచేసినందున శనివారం నాడు గ్రామానికి చెందిన కర్రే బేబిషాలిని భర్త నవీన్ గార్లకు పుట్టిన ఆడబిడ్డకు గ్రామస్థుల సమక్షములో అందచేయడం జరిగింది ఈ సందర్భంగా శివంపేట్ మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ తన తలిదండ్రుల ఐన పబ్బ స్వరూప పబ్బ రమేష్ గుప్తా గార్ల సూచన మేరకుగ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు పదిహేను వేల ఇండియాన్ బ్యాంక్ బాశీడ్ ఈరోజు అందించడం జరిగిందని ఆయన తెలిపారు ఇట్టి రూపాయలు ఆ అడా పిల్లకు చదువుల నిమిత్తం గాని, పెళ్ళికి గాని భరోసాగా ఉంటదని ఆయన అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేష్,ఉప్ప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్, గ్రామా అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు కొవ్వూరి యాదగిరి రెడ్డిపల్లి అశోక్ పెద్దగోని శ్రీనివాస్,పెద్దకోలా విక్రమ్,మరియు మాజీ పాలకవర్గం సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం , రామాగౌడ్, వెంకటేష్ వరగంటి రమేష్ పైనం యాదగిరి,అశోక్, గొండ స్వామి, నాగరాజు, జంగం నగేష్ , జంగం సురేష్ , పెద్ద కోల్ల ప్రవీణ్ , పోచయ్య ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# భర్త హత్య కేసులో భార్య మేనల్లుడు రిమాండ్




మాడ్గులపల్లి జనవరి 31 (వాయిస్ టుడే): అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాను నెపంతో భర్తను హత్య చేసిన భార్య లక్ష్మి మేనల్లుడు గణేష్ లను రిమాండ్ చేసినట్లు రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్ ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. మండలంలోని సీత్యా తండాకు చెందిన రమావత్ రవి ఈనెల 27 తారీఖున హత్య గావించిన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. శనివారం పోలీసులు విలేకరుల సమా వేశంలోమాట్లాడుతూ శీత్యా తండాకు చెందిన రమావత్ రవి గత 15 సంవత్సరాల క్రితం మిర్యాలగూడ మండలం ఏడు కోట్ల తండా కు చెందిన దీరావత్ లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు కలరు. తన భార్యలక్ష్మి మేనల్లుడు అయినా గణేష్ తో అక్రమ సంబంధం పెట్టుకోవడంతో వీరి కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతుండెవని తెలిపారు. మృతుడు రవి తరచూ మద్యం సేవించి తన భార్య లక్ష్మితో గొడవ పడుతుండేవాడని పోలీసులు తెలిపారు. ఎలాగైనా తనను వదిలించుకోవాలని తన భార్య 27 తారీఖున అర్ధరాత్రి సమయంలో తన మేనల్లుడు గణేష్ తో కలిసి రోకలిబండతో వరిబీజాలపై కొట్టి గొంతుపై కాలు తొక్కి చంపి వేయడం జరిగిందని వివరించారు. తదనంతరం గణేష్ తన టూవీలర్ పై పారిపోయాడని పోలీసులు తెలిపారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో స్థానిక పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో కేసును చేదించినట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. ఇట్టి హత్యకు వాడిన వస్తువులను మోటార్ సైకిల్ మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఇట్టి కేసును చేదించిన ఎస్ఐ కృష్ణయ్యను పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు